TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 93 | బుధవారం 20-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## బ్రెజిల్‌లో ప్రధాని
# బిజీ బిజీ




- వివిధ దేశాధినేతలతో సమావేశాలు
- వివిధ ఒప్పందాలపై చర్చలు
- ఇటలీ ప్రధాని మెలోనీతో మాటా మంతి
- వాణిజ్యం , పెట్టుబడులపై ఇద్దరు ప్రధానుల చర్చలు
- మెలోనీతో సమావేశంపై మోదీ సంతృప్తి
- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ తో భేటీ
- ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తోనూ మోదీ సమావేశం

బ్రెజిల్ జి 20 సమావేశాల కోసం బ్రెజిల్ ల ఉన్న ప్రధాని మోదీ బిజిబిజిగా గడిపారు.. ఒక వైపు జి 20 సమావేశాలలో పాల్గొంటునే, వివిధ దేశాధినేతలతో విడి విడిగా భేటి అయ్యారు.. నేటి ఉదయం ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితోనూ ప్రధాని మోదీ సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంతోపాటు సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. వీరి భేటీ అనంతరం మోదీ ట్విటర్ లో వివరాలను షేర్ చేశారు.'రియో డీ జెనీరో జీ20 సదస్సు సందర్భంగా ప్రధాని జార్జియా మెలోనిని కలవడం చాలా ఆనందంగా ఉంది. మా చర్చలో ఇరుదేశాల రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతికత తదితర అంశాలలో సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. దీనితోపాటు భారత్, ఇటలీ దేశాల మధ్య స్నేహం గురించి కూడా చర్చించినట్లు మోదీ తెలిపారు.
%ఇక యూఎస్, ఇటలీ, యూకే, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్, బ్రిటన్, ఫ్రాన్స్, తదితర దేశాధినేతలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్ తో మోదీ కొద్దిసేపు చర్చించారు. అమెరికాలో ఎన్నికల అనంతరం వారిద్దరూ కలుసుకోవడం ఇదే తొలిసారి. బ్రెజిల్, సింగపూర్, స్పెయిన్ దేశాధినేతలు లులా డ సిల్వా, లారెన్స్ వాంగ్, పెడ్రో శాంచెజ్ లతో మోదీ సంభాషించారు. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తోనూ మోదీ భేటీ అయ్యారు. ఈ వివరాలను ప్రధాని స్వయంగా తన ట్విటర్ ఖాతాలో షేర్ చేశారు.
ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన వివరాలను మోదీ తన ట్విటర్ ఖాతాలో షేర్ చేశారు. 'నా స్నేహితుడు, అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ను కలవడం ఎంతో సంతోషంగా ఉంది. భారత్, ఫ్రాన్స్ లు అంతరిక్షం, ఇందనం, ఏఐ వంటి ఇతర రంగాల్లో సన్నిహితంగా పనిచేయడంపై చర్చించాం. ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను బలపర్చేందుకు పనిచేస్తాం' అంటూ మోదీ పేర్కొన్నారు.అదేవిధంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. కీర్

మిగతా 2లో

## కాళోజీ కళాక్షేత్రాన్ని
# ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్





వరంగల్, : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ సభ ప్రారంభమైంది. హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఇందిరాగాంధీ జయంతి రోజైన నేడు ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.. దీని కోసం ఇప్పటికే ఆయన హెలికాప్టర్ లో వరంగల్ కు చేరుకున్నారు..తొలితరం తెలంగాణ ఉద్యమనేత, తెలంగాణ భావజాల వ్యాప్తి చేసిన అభ్యుదయ కవి కాళోజీ నారాయణ రావు పేరిట నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారు.. రూ.92 కోట్లతో ఈ కళా క్షేత్రాన్ని అత్యాతుధునిక హంగులతో నిర్మించారు.. ఈ క్షేత్రం ప్రారంబోత్సవ అనంతరం సిఎం ఇక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు.. ఆ తర్వాత అక్కడ నుంచి నేరుగా హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభకు బయలు దేరి వెళ్లారు..ఈ సభలో ముందుగా సీఎం రేవంత్ మంత్రులతో కలిసి 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు.. అదేవిధంగా బహిరంగ సభ వేదికపైనే విద్యుత్, ఆర్టీసీ శాఖలతో మహిళా సంఘాలతో ఎంఓయూ చేయనున్నారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఏర్పాటు చేసిన ఈ సభకు

మిగతా 2లో




## తెలంగాణలో ఢిల్లీ పరిస్థితి రావొద్దనే ఈవీ పాలసీ తెచ్చాం: మంత్రి పొన్నం

దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందని.. హైదరాబాద్, తెలంగాణలో అలాంటి పరిస్థితి రావొద్దని ఈవీ పాలసీ తెచ్చామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో పొల్యూషన్ తగ్గించాలంటే ఈవీ వాహనాలను వాడాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రజలకు పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా ప్రజలు వాడేలా ఈ పాలసీ ఉందని.. ఈవీ వాహనాలపై రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయింపు ఇస్తున్నామని మంత్రి చెప్పారు. వాయు కాలుష్యం రావొద్దంటే 15 సంవత్సరాలకు పైబడిన వాహనాలను ప్రజలు స్వచ్ఛందంగా స్క్రాప్ చేయాలని.. ఇప్పటికే రాష్ట్రంలో స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని మంత్రి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఆక్రమణకు పాల్పడ్డారని ఫిర్యాదు వచ్చింది: హైడ్రా కమిషనర్ రంగనాథ్

- అమీన్‌పూర్ పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్
- ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్
- ముంపు బాధితులకు అండగా ఉంటామని హామీ

మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



2లో



2లో

## పంచాయతీల స్వయం సమృద్ధికి చర్యలు చేపట్టాం

- అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదు
- గత ప్రభుత్వం దుబారా ఖర్చు చేసింది
- పంచాయతీలను నిర్వీర్యం చేసింది
- రంగులు వేసి నిధులు దారి మళ్లించారు
- అందుకే కేంద్రం నిధులు ఆపేసింది
- డంపింగ్ యార్డుల్ని పట్టించుకోలేదు
- రోడ్లు వేస్తే బిల్లులు చెల్లించలేదు

## ఏపీకి గేమ్ చేంజర్ పోలవరం ప్రాజెక్టు: సీఎం చంద్రబాబు

- ఏపీ అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ
- పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన చంద్రబాబు
- ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు వంటివని వెల్లడి
- 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ధీమా

**అమరావతి:** ఏపీ అసెంబ్లీలో నేడు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై స్వల్ప కాలిక చర్చ జరిగింది. సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని ప్రాజెక్టులపై సభ్యులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏపీకి అమరావతి, పోలవరం రెండు కళ్లు లాంటివని అభివర్ణించారు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి గేమ్ చేంజర్ అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని స్పష్టం చేశారు. గత జలవనరుల శాఖ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా, హాఫ్ పర్సెంటా అని హేళనగా మాట్లాడారని మండిపడ్డారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేవలం 3.08 శాతం పనులే చేసిందని అన్నారు. 2014-19 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. గత సర్కారు పోలవరంపై ఖర్చు చేసింది రూ.4,099 కోట్లేనని తెలిపారు. ఏపీకి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందని, రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని



చంద్రబాబు పేర్కొన్నారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మాణం 2026 మార్చి లోపు పూర్తవుతుందని అన్నారు. 2027 లోపు పోలవరం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

# బ్రెజిల్ లో ప్రధాని బిజీ బిజీ









స్టార్మర్ బృందంతో భేటీ అనంతరం మోదీ తన ట్విటర్ ఖాతాలో వివరాలను వెల్లడించారు.
'రియో డీజెనిరోలో జీ20 సమ్మిట్ సందర్భంగా బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్మార్టర్ భేటీ జరిగింది. రాబోయే కాలంలో

సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, భద్రత, ఆవిష్కరణ వంటి రంగాల్లో బ్రిటన్ తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. వాణిజ్యంతో పాటు సాంస్కృతిక సంబంధాలనుసైతం బలపర్చాలనుకుంటున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు.

# కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్





లక్ష మందికి పైగా మహిళల తరలి వచ్చారు. వారితో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు , కార్యకర్తలు హాజరయ్యారు.. మరికొద్దిసేపటిలో రేవంత్ ఈ సభలో మహిళలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో వివిధ జిల్లాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ క్రమంలో పెంబర్తి హస్తకళలు, చెక్క ఎద్దుల బండ్లు, చేర్యాల నకాషి పెయింటింగ్స్ అండ్ మాస్క్, ఇంటి అలంకరణ వస్తువులు, చేనేత వస్త్రాలు, నారాయణపేట చీరలు, తదితర స్టాళ్లను పర్యవేక్షించి, ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను, వారు చేస్తున్న బిజినెస్ లా గురించి , టార్నోవర్ తదితర వివరాలను స్టాళ్ల నిర్వాహకులను ముఖ్య మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎంపీ కావ్య, ఘనపూర్ (స్టేషన్) ఎంఎల్ఏ కడియం శ్రీహరి, పాలకుర్తి ఎంఎల్ఏ యశస్విని రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్ లు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అద్భుతం ఆవిష్కృతమైంది కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం తొడిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ప్రజలు కళాకారులు కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
అంతకుముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కూడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.30 కి చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కలాక్షేత్ర భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తు లో కాలోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజి జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆడిటోరియం లో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి విక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు ముఖ్యమంత్రికి పుష్పగుచం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలో షిప్ సభ్యులు, స్థానికి పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి కలిశారు. అక్కడ నుండి నేరుగు ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధ్యాహ్నం 3.35 ని బయలుదేరారు. కాళోజి కళాక్షేత్రం ప్రారంభం - 90కోట్లుఅండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన - 4170కోట్లు నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం - 12 లక్షలు నయీమ్‌హౌ నగర్ బ్రిడ్జి ప్రారంభం - 8.30 కోట్లువరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన - 3కోట్లు పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన - 28కోట్లుకాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఆర్ % ఆర్ లేఔట్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు శంఖుస్థాపనహౌ 863హౌట్లు, 5 లక్షల ఏ 43.15 కోట్లుఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన - 160.3 కోట్లు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ టౌన్షిప్ ఆవరణలో పిహెచ్సి , ప్రైమరీ స్కూల్, పశు వైద్యశాల శంకుస్థాపన - 13కోట్లు వరంగల్ పట్టణం రహదారుల అభివృద్ధి శంకుస్థాపన 49.50 కోట్లుఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మధుసూధనాచారి, గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంఏ యుడి ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి,
వరంగల్, హన్మకొండ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, లు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల స్వయం సమృద్ధికి చర్యలు చేపట్టాం

వెలగపూడి :మా దగ్గర అల్లావుద్దనీ అద్భుత దీపం ఏమీ లేదని.. కానీ, పక్కా ప్రణాళికతో పంచాయతీలను స్వయం సమృద్ధివైపు నడిపించే సత్తా ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శాసన మండలిలో మంగళవారం జరిగిన చర్చ సందర్భంగా సమాధానం ఇచ్చారు.. జగన్ ప్రభుత్వంలో పంచాయతీ భవనాలు, ఇతర కార్యాలయలకు రంగులు వేయడానికి ₹101 కోట్లు ఖర్చు అయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇందులో రంగులు వేయడానికి ₹49 కోట్లు ఖర్చు కాగా, ఆ రంగుల్ని తొలగించి తిరిగి రంగులు వేయడానికి ₹52 కోట్లకు పైగా ఖర్చు అయిందని వెల్లడించారు. ఏపీ శాసనమండలిలో ఆయన తొలిసారిగా మాట్లాడారు. రాష్ట్రంలోని పంచాయితీల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుపై మండలిలో చర్చ జరిగింది. ఈ విషయంపై పవన్ కల్యాణ్ సమాధానంగా ఇస్తూ %ారా% పంచాయితీల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అందరి బాధ్యత అని తెలిపారు. స్కూల్స్ ఏర్పాటు చేయడానికే సెంటు భూమి లేని పంచాయితీలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే 10, 15 పంచాయితీలు కలిపి ఒక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని అన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. పంచాయతీల ద్వారా మోటివేషన్ తీసుకువస్తాం. 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది. రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. స్వచ్ఛాంధ్ర ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్తాం. ప్రజలంతా దీనిపై అవగాహన పెంచుకోవాలి. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం. గ్రామాల్లో రోడ్డు వెంట కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకుంటాం. పంచాయతీలను అనేక కారణాలతో నిర్వీర్యం చేశారు. సమూలంగా ప్రక్షాళన జరగాలి. స్వయం సమృద్ధిగా పంచాయతీలు ఎదగాలి. అల్లావుద్దీన్ అద్భుత దీపంలా అన్ని పరిష్కారాలు ఒకేసారి అయిపోవు. ఈ ప్రాజెక్టును ముందు అమలు చేసి.. ఫలితాల చూసి.. అన్నిచోట్ల అమలు చేస్తాం. దీనికి కమ్మిట్మెంట్ ఉండే లీడర్ షిప్ ఉంటేనే ఇది సాధ్యం. పితాపురం లో 54 పంచాయతీ ల్లో మేము చేసేది చేయగా.. ఎన్ఆర్ఐలు ముందుకు వస్తే వారి సాయం తీసుకుంటాం అని పవన్ పేర్కొన్నారు. సర్వీస్ అంటే ఎవరూ రారు.. చెత్తతో సంపద వస్తుంది అంటేనే ముందుకు వస్తారు. అన్ని అనర్థాలకు ఒకే ఐఏఎస్ కారణం. ఏ సమీక్ష చేసినా%ారా% ఆయనే మూల కారణం అంటున్నారు. ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి, నిధులు ఎలా రికవరీ చేయాలి? కేవలం కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం పంచాయతీలకు రాష్ట్ర వాటా ఇవ్వలేదు. కేంద్రం కూడా నమ్మకం పోయి నిధులు ఆపేసింది. 70 ప్లస్ 30 నిధులు ఇస్తే పని అయ్యేది.. అది జరగలేదు. రకరకాల పేర్లు చెప్పి నిధులు మొత్తం మళ్లించారు. ముందు ఖర్చు పెట్టండి, తరువాత బిల్లు ఇస్తాం అని నమ్మబలికారు. డబ్బులు వచ్చినా.. రోడ్లు వేసిన కాంట్రాక్టర్‌లకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. అన్ని వ్యవస్థ ల్లో, పథకాల్లో ఇటువంటి ఛాలెంజ్‌లు ఉన్నాయి.

## మాజీ ఎమ్మెల్యే ఆక్రమణకు పాల్పడ్డారని ఫిర్యాదు వచ్చింది: హైడ్రా కమిషనర్ రంగనాథ్

మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని తమకు ఫిర్యాదులు వచ్చాయని, అలాగే, పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు కూడా కొంతమంది ఫిర్యాదు చేశారని, విచారణ చేసి నిజమని తేలితే హైడ్రా తప్పకుండా చర్యలు తీసుకుంటుందని కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్‌పూర్ పెద్ద చెరువును సందర్శించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ చెరువును సందర్శించారు. వెంకటరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మారావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెద్ద చెరువు ముంపు బాధితులకు హైడ్రా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌టీఎల్ పెరిగినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిని ప్రత్యేక టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తామన్నారు. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో వస్తామని హామీ ఇచ్చారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరికొన్ని ప్రాంతాలు ఆక్రమణకు గురైనట్లు తమకు సమాచారం అందిందన్నారు. అన్నింటి పైనా పూర్తిస్థాయి విచారణ జరిపిస్తామన్నారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉందని, అందుకే కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. తాము చెరువుల పునరుద్ధరణను ప్రధాన అజెండాగా పెట్టుకున్నామని, అయితే ఆక్రణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తామన్నారు. అధికారులు తప్పు చేసినట్లు తేలినా చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.
తమ భూములు కబ్జాకు గురవుతున్నాయని స్థానికులు హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. చెరువులోని నీరు తూముల ద్వారా కిందకు వదలడంతో ఎగువన ఉన్న తమ నివాసాలు మునిగిపోయినట్లు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ అంశంపై నిపుణుల కమిటీని వేసి నివేదికను తెప్పించుకుంటానని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తానన్నారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

## రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు

- ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి...
  ఇప్పుడు కొడంగల్‌లో ఏర్పాటు చేస్తున్నారని విమర్శ
- లగచర్లలో మాపై దాడి జరగలేదని కలెక్టరే
  చెబుతున్నారన్న ఈటల రాజేందర్
- ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని నిలదీత

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల



రాజేందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ముచ్చర్లలో ఫార్మా సిటీ భూసేకరణ సమయంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు హద్దేలేదని... కానీ ఇప్పుడు మాట మార్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఫార్మా సిటీని రద్దు చేస్తామని కూడా మేనిఫెస్టోలో పేర్కొందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇచ్చిన హామీలనే నెరవేర్చడం లేదని విమర్శించారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్... ఇప్పుడు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా కొడంగల్‌లో ఏర్పాటు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఈరోజు ప్రజాపాలన సంబరాలు జరుపుకోవడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అబద్ధాల పునాదుల మీద రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు కూడా చర్చించుకుంటున్నారని ధ్వజమెత్తారు.
గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం 19 వేల ఎకరాలు భూసేకరణ చేసేందుకు ప్రయత్నించిందన్నారు. అప్పుడే కాంగ్రెస్ ఫార్మా సిటీని వ్యతిరేకించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారని, అయినప్పటికీ దీనిని ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులను హింసించడం దారుణమన్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. నర్మద, సబర్మతి తరహాలో మూసీని అభివృద్ధి చేయాలంటే స్పష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. ఇళ్లను కూల్చి రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించడం కాదన్నారు. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా? అని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆటో డ్రైవర్లు అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులు రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పారని... కానీ ఇప్పుడు మద్యం ఏరులై పారుతోందన్నారు.

## లగచర్ల ఘటన... పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు సురేశ్

**ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో సురేశ్**


**కొడంగల్ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**

**కలెక్టర్ మీద దాడి కేసులో కీలక నిందితుడిగా సురేశ్**



**హైదరాబాద్:** వికారాబాద్ జిల్లా లగచర్ల కేసు కీలక నిందితుడు సురేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కలెక్టర్ మీద దాడి కేసులో ఇతను ఏ2 నిందితుడిగా ఉన్నాడు. సురేశ్‌ను పోలీసులు కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. లగచర్ల ఘటన తర్వాత నిందితుడు పరారీలో ఉన్నాడు. ఈరోజు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఘటన జరిగిన రోజు కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. కలెక్టర్ అక్కడకు వెళ్లగానే ఆందోళనకారులు నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ సమయంలో సురేశ్ కూడా నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించింది. స్థానికులను రెచ్చగొట్టి... ఈ దాడికి కారణమై ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

## బాసరలో రైతు నేస్తం కార్యక్రమం




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 19 :**బాసర మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం(వీడియో కాన్ఫరెన్స్) ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు రైతులకు వివిధ రకాల సాగు పంటలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుకు 500 రూపాయల బోనస్ పై అవగాహన కల్పించారు. ఇప్పటికే మహబూబ్ నగర్,కామారెడ్డి జిల్లాలో రైతులకు బోనస్ ప్రభుత్వం చెల్లించిందన్నారు, రాష్ట్రంలో రైతులందరికీ బోనస్ చెల్లిస్తుందన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి.శ్రీకర్. ఏఈఓ.అజయ్ కుమార్ రైతుల సౌకర్యా ర్థం రైతు వేదికలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.రైతులు తమ పండించిన వరి కొయ్యలు కాల్చడం-నష్టాలు వరి కొయ్య లను కాలిస్తే పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతోపాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశించడం జరుగు తుందన్నారు. సారవంతమైన భూమి దెబ్బతింటున్నదని పేర్కొన్నారు.రైతులు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వరి కొయ్యల మిగులు అవశేషాలతో సిరులు సంపాదించ వచ్చని వరి కోత అనంతరం ఉండే గడ్డిని పశు వులకు వాడడం లేదా కంపోస్టుగా మార్చుకునేందుకు రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన కల్పించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 19 :**భైంసా పట్టణ కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ చెక్కులను కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే, ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ జ్యోతి.దహిమకి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముదోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి , కుంటాల మాజీ ఏం.పి.పి. భోజరం పాటిల్ ,యూత్ అధ్యక్షులు రావుల. శ్రీనివాస్,ఎస్సి.సెల్. భైంసా మండల అధ్యక్షులు శరత్ డోర్న్గే, కుప్టి బోజరం పాటిల్ , గణేష్ పాటిల్ గోడాపూర్ , అట్టల.దేవిధాస్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎంఈఓ

**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 19 :**కుంటాల మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఎంఈఓ వటోలి ముత్యం సందర్శించారు హాస్టల్లో వసతులను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులకు సూర్య నమస్కారాలు యోగ పై అవగాహన కల్పించారు విద్యార్థులకు వివిధ రకాల సూర్య నమస్కారాలు యోగాసనాలు వేయించారు మానసిక ఆరోగ్యం బాగుండాలంటే యోగా అవసరం అని అన్నారు

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఇందిరాగాంధీ

- పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ
- బ్యాంకుల జాతీయకరణ, ఆభరణాల రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం
- ఇందిరా అడుగుజాడల్లో నడవాలి





**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 19 :**దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఆసియాలో అతిపెద్ద కానుక పేరుందిన కే.పి.హెచ్.బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ ది అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళ నాయకు రాళ్లు లకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకల్, లక్ష్మీనారా యణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకు రాలు రేష్మ,గిరి నాయుడు,శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, మహిళా నాయ కురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రణాళిక అధికారుల వసూళ్లకు నెంబర్ వన్ గా కుత్బుల్లాపూర్

- గాజుల రామారం సర్కిల్ 26 లో జోరుగా వసూళ్ల దందా
- అనుమతులు నిల్, అక్రమ నిర్మాణాలు ఫుల్
- కాసులు కురిపిస్తున్న అక్రమ నిర్మాణాలు
- వారికి వచ్చే జీతం కంటే.. అక్రమ సంపాదనే అధికం
- అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 19 :**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం-26 సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక్కడ అడుగడుగున అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తాయి. అందుకు ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులే కారణం అంటున్నారు స్థానిక ప్రజలు. అందులోభాగంగా అక్రమ భవన నిర్మాణదారు లతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ములాఖత్ అయి మాకెంత ఇస్తవ్ ..? నువ్వు ఎంత కట్టుకుంటవ్...? అంటూ బేరసారాలు ఆడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నరనీ సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి కొంతమంది అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులకు వచ్చే జీతం కంటే అక్రమ సంపాదనే అధికం అంటున్నారు సామాజికవేత్తలు. దానికి నిలువెత్తు నిదర్శనమే ఇక్కడ అడుగడుగున జరుగుతున్న అక్రమ నిర్మాణాలు అంటు న్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వాటికి సహకరిస్తున్న అధికారులపై ప్రతిరోజు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నా,పలు వార్తాపత్రికల్లో, మీడియా ఛానెల్లలో వార్తా కథనాలు వెలువడుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిం చడం పలు అనుమానాలకు తావిస్తోంది. సర్కిల్ పరిధిలో ఎటుచూసిన భారీ అక్రమ వాణిజ్య షెడ్లు, బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు, సెల్లార్లతో కూడిన వాణిజ్య భవన నిర్మాణాలు వెలుస్తున్నా కళ్ళుండి కబోదుల్లా నటిస్తున్నారు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు.ఒక్కో అక్రమ నిర్మాణానికి ఒక్కో రేటు మాట్లాడుకొని అందిన కాడికి దండుకుంటున్నారు. ఇలా వీరి అక్రమ సంపాదన మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులే అవినీతి సొమ్ముకు ఆశపడి ప్రత్యక్షంగా పరోక్షంగా వాటికి సహక రించడం కంచె చేను మేసిన చందంగా తయారైంది ఈ అవినీతి అధికారుల పనితీరు.ఈ అవినీతి జలగల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని వాపోతున్నారు సామజికవేత్తలు సక్రమంగా పనిచేయా ల్సిందిపోయి కొంతమంది అవినీతి అధికారులు తమ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ మార్గంలో సంపాద నకు తెగబడ్డారనీ, వారికి ఈ ఉద్యోగం బంగారు బాతులా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. వీరి అవినీతి సంపాధనసొమ్ము కోట్లల్లో ఉంటుందనీ, వారిపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి వారు అక్రమంగా సంపాదించిన సొమ్మును కక్కించి,వారిని విధులనుండి తొలగించి,జైల్లో ఊచలు లెక్కపెట్టించాలని కోరుతున్నారు. ఇక్కడ అడుగడుగునా అక్రమనిర్మాణాలు జరుగుతున్నా యని నిరూపించడానికి క్షేత్రస్థాయిలో మేము సిద్ధం... మీరు సిద్ధమా..? అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూటిగా సవాల్ విసురుతున్నారు స్థానిక సామాజిక వేత్తలు. మా సవాల్ ను స్వీకరించి క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలపై, వాటికి కారణమైన అవినీతి అధికారులపై చర్యలు చేపట్టే ఉన్నతధికారులు ఉన్నారా ..? అంటూ ప్రశ్నిస్తున్న వైనం స్థానికంగా నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, ఇక్కడ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి,జరుగుతున్న అక్రమనిర్మాణా లపై, వాటికి కారణమైన అవినీతి అధికారులపై చట్టప రమైన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, సామాజిక వేత్తలు కోరుతున్నారు.

# వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో జనసేన అధినేత వీర మహిళా విభాగం స్థాపించారు

## ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 19 :** ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి పురస్కరించుకొని కే బి హెచ్ బి 5వ ఫేజ్ జనసేన పార్టీ ఆఫీస్ లో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఝాన్సీ లక్ష్మీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఝాన్సీలక్ష్మీ బాయి స్ఫూర్తితో మహిళలు రాజకీయాల్లోకి రావాలి అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వీరమహిళ విభాగాన్ని మన జనసేన పార్టీలో స్థాపించారని అన్నారు. రాజకీయ నాయకులు అంటే నోటికొచ్చినట్లు తిట్టడం కాదని.. చదువుకున్న వాళ్ళు పాలనా పరమైన విధానపరమైన పాలసీలపై అవగాహన కలిగి ఝాన్సీ లక్ష్మీబాయిలాగ రాజకీయాలలో ఎలాంటి వడుదుడుగలు, విమర్శలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని మహిళలు రాజకీయాల్లోకి రావాలని, సాధారణ కుటుం బాల నుంచే అలాంటి మహిళలు వచి రాజకీయాలలో బాధ్యత కలిగిన మహిళా నాయకురాలుగ ఉండాలని తల్లి వంటి మహిళలే జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకం అని పవన్ కళ్యాణ్ అన్న మాటలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్లు ,డివిజన్ ప్రెసిడెంట్లు , జన సైనికులు ,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలు




- కేంద్రంలోని లైబ్రరీని త్వరలోనే మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం
- గ్రంథాలయంలో టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు )నవంబర్ 19 :**జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని , ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క , బానోత్ రవిచందర్ , జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి హాజరై గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించి, నూతన టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని , బ్యాంకులను జాతీయ చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని వారు చేసిన సేవలను మంత్రి సీతక్క కొనియాడారు.ప్రతి గ్రామంలో విద్యాలయం తో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని బడి ద్వారా మన బతుకులు కుటుంబాల భవిష్యత్తు , దేశ భవిష్యత్తు కూడా బడిలోనే నిర్మితం అవుతుందని అదేవిధంగా గ్రంథాలయాల ద్వారా జ్ఞానం లభిస్తుందని తెలిపారు. గ్రామాలలో ఉండే గ్రంథాల యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు జ్ఞానవంతులు అవుతారని వారితోపాటు యువతకు ఉపాధి ఉద్యోగాలలో రాణించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే కేవలం 10 నెలల కాలంలో 54,000 మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు అందించామని తెలిపారు.ఈ గ్రంథాలలో చదివినటువంటి యువత కూడా తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రంథాలయం యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పుస్తకాలు గాని ఇక్కడ వాతావరణం మరిత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ లైబ్రరీ గా రూపొందించడంలోనే భాగంగా ఆ టాయిలెట్స్ నిర్మాణం అదేవిధంగా ఈ గ్రంథాలయ స్థలాన్ని కూడా సర్వే చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించడం చుట్టూ చెట్లు కూడా నాటాలని అధికారులకు సూచిం చారు. అదే విధంగా ములుగు టౌన్ కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధమవుతు న్నాయని త్వరలోనే ప్రస్తుతం బస్ స్టేషన్ ఆవరణలోనే మోడల్ బస్టాండ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని గత వర్షాకాలం వల్ల పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని స్థానిక యువత నిరు ద్యోగులు ఎంతగానో ఉపయోగించుకుంటున్నారని , గత కొద్దిరోజుల క్రితం గ్రంథాలయ పర్యవేక్షణకు వచ్చిన సమయంలో అనేకమంది యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రంథాల యానికి వచ్చే వారికి మధ్యాహ్నం భోజనం అందించడం చాలా సంతోషకరమైన విషయం అని పోటీ పరీక్షల్లో ఇక్కడ చదువుకున్న వారు ఉద్యోగాలు సాధించడం మరి ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నా రు.మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా త్వరలోనే తీర్చిదిద్దడం జరుగు తుందని పాఠకులకు కావలసిన నూతన పుస్తకాలు ఉపాధి విద్య ఉద్యోగాలకు అవసరమయ్యే వనరులను కూడా అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డి డబ్ల్యూ ఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కూలీలుగా మార్చేసిన ఉపాధ్యాయులు



**ములుగు ప్రతినిధి ( మన ములుగు) నవంబర్ 19 :**విద్యా బుద్ధులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయు లది. వారు ఏదైనా తప్పు చేస్తే.. సరిదిద్దాల్సిన బాధ్యత వారిదే. తల్లిదండ్రుల తర్వాత పిల్లలను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదే. విద్యార్థులకు మార్గదర్శకుడు గురువు. సమాజానికి అవసరమయ్యేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది పోయి..కూలీలుగా వాడుకుంటున్నారు. చదువు ఇతర వాటికి నేర్చుకో వాల్సిన విద్యార్థులతో చెట్టు కొమ్మలను తొలిగించడం.. ఇతర పనులు చేయించిన ఘటనలు వెలుగు చూసిన సంగతి తెలిసిందే. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. విద్యార్థుల చేత బిల్డింగ్ పైకి ఎక్కించి, చెట్టు కొమ్మలను నరికివేయడం, సర్వత్రా విమర్శలు వినిపి స్తున్నాయి. ఈ ఘటన ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాయ్స్ హాస్టల్లో చోటు చేసుకుంది.కన్నాయిగూడెం మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు విద్యా ర్థులను పనిమనుషులుగా చేస్తున్నారు ప్రతి పనికి విద్యా ర్థులను పంపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్తు న్నారు బిల్లింగ్ పైన ఉన్న చెట్లను తొలగించి ఎందుకు గొడ్డలితో కొమ్మలు నరికి వేస్తున్నారు ఈ పాఠశాలలో ఏ పని ఉన్న విద్యార్థులు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తు న్నట్టు విద్యార్థులు చెప్తున్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న ఈ పనికి గ్రామస్తులు ఆగ్రహం చేస్తున్న సంబంధిత అధి కారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాటలు వేసే విధంగా ఆ పాఠశాల యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19 :**జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా అక్షరాభ్యా స మండపంలో మంగళవారం సామూహిక శ్రీ సత్యనారా యణ స్వామి వ్రతమును ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు,వేద పండితులు. కని విని ఎరగని రీతిలో పుణ్య దంపతులచే నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం,అష్టలక్ష్మీ పూజాది క్రతు వులు అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.పుణ్య దంపతులు భక్తిశ్రద్ధలతో సాంప్రదా య దుస్తులతో పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన,కలశ స్థాపన,గణపతి పూజ,శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలన పూజలు, వేధమంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండువగా జరిగింది.ఆలయ స్థానాచా ర్యులు.ప్రవీణ్ పాఠక్.ప్రధాన అర్చకులు. సంజీవ్ పూజారి,వేద పండితులు.నవీన్ శర్మ సత్యనారాయణ స్వామి వ్రత కథా ప్రవచనం కడు రమ్యంగా వ్రత కథలో ఉన్న నీగుడు రహస్యలను భక్తులకు విడమర్చి వివరించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ పాఠక్ మాట్లా డుతూ.. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం ఆ భగవంతుని సంకల్పమని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటే తమ కుటుంబానికి మేలు జరుగుతుందని ఇటువంటి సామూహిక వ్రత కార్యక్రమం చేయడం వల్ల వారి కుటుంబాలతో పాటు అందరికి మంచి జరుగుతుందని అలానే ప్రజా శ్రేయస్సుకు లోక కళ్యాణ నిమిత్తం ఇటువంటి పుణ్య వ్రతాలు నిర్వహించడం భక్తుల అదృష్టమని అన్నారు.ఈ సంకల్ప వ్రత కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొనగా ఆలయం తరపున తీర్థ ప్రసాదాలతో పాటుగా అన్నప్రసాదం వితరణ చేశారు.

# కుట్రలతో అక్రమ ఆరెస్టులు చేస్తే చూస్తూ ఊరుకోం

- సీఎం రేవంత్ ది నియంత పాలన
- కాంగ్రెస్ నేతలది రాక్షస ఆనందం
- ప్రజలు తెరగబడే రోజులు దగర్లోనే ఉన్నాయి
- నిర్భంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలేరు



**కూకట్ పల్లి (మన వెలుగు) నవంబర్ 19 :**తెలంగాలో సీఎం రేవంత్ రెడ్డి నియంత పాలన కొనసాగిసున్నారంటు బి ఆర్ యస్ వి సీనియర్ నేత యశ్వంత్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రజా పాలన ఆంటూనే ఆక్రమ ఆరెస్టులు నిర్భందలను కొనసాగిసున్నారంటు మండిపడ్డారు. నియాంతృత్వ పోకడలతో ప్రజలను ఇబ్బంధు లకు గురి చేసున్నారని ఆగ్రహం వ్యక్త%శీ% చేశారు. ప్రతిపక్ష నేతలను ఆణిచివేసే ధోరణి మంచిది కథన్నారు.ఆక్రమంగా ఆరెస్ట్ లు చేసేందుకు కుట్రలు పడుతున్నారన్నారు. అర్ధరాత్రి ఎవరిని ఎలా ఆరెస్ట్ చేయాలనీ ఆంటు సీఎం చర్చలు జరుపుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టితే మంచిదాన్నారు. ప్రభుత్వాని గాలికి వదిలి, ఎవరిని ఆరెస్ట్ చేయాలి. ఎలా అణిచి వేయాలనే చూస్తూతున్నారానారు. ప్రజలు గెలిపి%శీ%చి%శీ%ది పరిపాలన సరిగా చేయాలనీ మాత్రమేనని సూచించారు. రేవంత్ రెడ్డి తీరు తో పోలీస్ లు సైతం నరకం చూస్తున్నారని వెల్లడిచారు. ఆదికారుల కూడా తీవ్ర ఇబంధులు పడుతున్నారని సష్టం చేశారు. లగచర్లలో ప్రజలను పోలీసులతో దాడులు చేయిస్తూ అర్ధరాత్రులు కరెంట్ కట్ చేసి ఆడ వాళ్ళు పై ఆగాయిత్యలకు పాల్పడేలా పోత్రహీచడం మంచి పద్దతి కాదన్నారు ఆక్రమ కేసులతో బి ఆర్ ఎస్ నేతలని అణిచి వేయాలని చూసున్నారానారు. ప్రశ్నించే ప్రజలను కూడా పోలిసుల లాఠీ దెబలతో వారి కుటుంబలను చిత్రహింసలు చేయడమే కాంగ్రెస్ చేపిన ప్రజా పాలనా...? అని ప్రశ్న%శీ%చారు ప్రజలు రేవంత్ రెడ్డి ని తరిమి తరిమి కోటే రోజులు దగ్గరే ఉన్నాయానారు. రానుంది బారస పార్టీ పాలనే ఆంటూ యశ్వంత్ కుమార్ ధీమా వక్తం చేశారు.

# పిల్లర్ దశలోనే ఆగిన ఆసుపత్రి నిర్మాణ పనులు



## పట్టించుకోని అధికారులు

**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 19 :**పేరుకే నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ లో అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని మాటలు చెప్పే పాలకులు అభివృద్ధిని విస్మరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇదే కోవాకు చెందిన ముధోల్ ఆస్పత్రి నిర్మాణ పనులు సంవత్సరన్నర దాటిన పిల్లర్ దశలోనే ఆగిపోయిన పట్టించుకునే నాధుడు కరువయ్య డని మండల ప్రజలు వాపోతున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో 30 పడకల నూతన ఆస్పత్రి భవన నిర్మాణం కోసం ముధోల్లో ని జాతీయ రహదారి ప్రక్కన ఆసుపత్రి నిర్మాణ పనులను గతంలో ప్రారంభిం చారు .ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులను మొదట్లో చురుకుగా చేసి పిల్లర్ దశకు రావడంతో పనులను నిలిపివేశారు. గత ప్రభుత్వం నిర్మాణ బిల్లులు చెల్లించకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను ఆదిలోనే వదిలి పెట్టారు. అయితే సంవత్సరంన్నర దాటిన నియోజకవర్గం పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. దీంతో పాత ఆస్పత్రిలో కేవలం నామ మాత్రం వైద్య సేవలు అందుతున్నాయి. వైద్యులు ఉన్నప్పటికీ ఆస్పత్రిలో సకల సౌకర్యాలు లేకపోవడంతో ఆపరేషన్ లు జరగటం లేదు. పలుమార్లు ముధోల్ నాయకులు, యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు, ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆందోళన చేసినప్పటికీ పాలకులకు మాత్రం స్పందించడం లేదన్న వాదనలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.గత ఎమ్మెల్యే విట్టల్ రేడ్డి ఆస్పత్రి నిర్మాణానికి ప్రయత్నించినప్పటికీ, అప్పట్లోనే ఎన్నికలు రావడం తో కాంట్రాక్టర్ కు బిల్లు రాక ఆస్పత్రి నిర్మాణ పనులు నిలిచిపోయాయి.దీంతో వైద్యం అందని ద్రాక్షగా మారింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆస్పత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతాయని ఆశపడ్డ స్థానికులకు మాత్రం నిరాశ ఎదురవుతుంది. ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని బిజెపి నాయకులు, స్థానిక పలువురు నాయకులు పత్రిక ముఖంగా కోరినప్పటికీ పాలకుల స్పందన మాత్రం కరువైందని పలువురు అంటున్నారు. ప్రతి ఎన్నికల్లో ముధోల్ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. అంటూ, పలు సమావేశాల్లో కూడా పాలకులు, ముధోల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రసంగిస్తున్న పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంపై పాలకుల ఒత్తిడి సరైన రీతీలో లేకపోవడం వల్లే ఆసుపత్రి నిర్మాణ పనులు ఆగిపోయా యని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రేడ్డి, నారాయణరావుపటేల్ లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అయితే ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయ కులు, ఒత్తిడి సక్రమంగా లేకపోవడం వల్లే ఆసుపత్రి నిర్మాణ పనులు జరగడంలేదని పలువురు ఆరోపిస్తున్నా రు. అలాగే ముధోల్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఉన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా చూడాలని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి కూడా తెచ్చారు. అయినా నిర్మాణం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. ముధోల్ మండల ప్రజలు వైద్యం కోసం బైంసా, నిజామాబాద్, మహారాష్ట్ర కు ,మెరుగైన వైద్యం కోసం వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని పేద ప్రజలు వాపోతున్నారు. దీంతో ఆర్థికంగా నష్టపోతు న్నామని పేద ప్రజలు అంటున్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపించిన నాయకులు గద్దెనెక్కిన తర్వాత సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# టౌన్ ప్లానింగ్ విభాగంలో కాసుల వర్షం

## జీరో పర్మిషన్లతో నిర్మాణ దారుల నిర్మాణాలు

## చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం.

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 19 :**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణాలు చేపట్టాలంటే అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకొని భవన నిర్మాణదారులు వారి నిర్మా ణాలను ప్రారంభిస్తూ ఉంటారు. కానీ ఆ పద్ధతికి విరుద్ధం గా కూకట్ పల్లి జోనల్ పరిధిలో ఎంచక్కా ఎవ్వరికి ఎంత నచ్చితే అంతా నిర్మాణాలు చేసుకుంటూ పోతూ ఉంటా రు. అక్రమ నిర్మాణాలకు ఆద్యం పోస్తూ వాటిని వారి జేబులను నింపుకునేందుకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయి అంటే అధికారులు ఎంత మేరా వాటిని చూసి చూడనట్లు వదిలేస్తున్నారనేది కళ్ళకు కట్టినట్టు కనిపి స్తుంది. కూకట్ పల్లి జోనల్ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ రామ్ నరేష్ నగర్ లో ఇంటి నెంబర్ 1-1-21/44 లో ఎటువంటి అనుమతులు లేకుండా జీరో పర్మిషన్ తో ఏం చెక్క నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాన్ని పూర్తిచేసే దిశగా ముందుకు వెళ్తున్నారు నిర్మాణదారులు. నిర్మా ణానికి సంబంధించిన అనుమతులు తీసుకున్న తర్వాతే నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్న వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్మాణదారుడు ప్రారంభించారని వాటి వల్ల తాము ఇబ్బందులను ఎదు ర్కొంటున్నామని స్థానిక కాలనీవాసులు వాపోయారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాన్ని చేపట్టి బహుళ అంతస్తులు నిర్మించడంతో అక్కడ రెంట్ కి వచ్చే వారి వలన కూడా మౌలిక వసతుల కల్పనలో ఇబ్బందు లు తలితే అవకాశము ఉందని వాపోయారు. దీనికి అనుగుణంగా నీరు, డ్రైనేజీ విషయంలో కూడా సమ స్యలు తలెత్తి అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో భవనానికి సంబంధించి నిర్మాణాన్ని అనుమతులను పరిశీలించి చర్యలు చేపట్టా లని డిమాండ్ చేస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో అధికారుల అలసత్వం....**

మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణాల కోసం టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతుల కోసం నిర్మాణదారులు దరఖాస్తు చేసుకుంటూ ఉంటారు. దీనిలో భాగంగా క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పర్యటించి పూర్తిస్థాయి నివేదికను తయారుచేసి భవన నిర్మాణదారులకు అనుమతులను అందజేస్తుంది. అయితే కొందరు నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే అధికారులను



తమ వైపుకు తిప్పుకొని వారికి నచ్చిన విధంగా జీరో పర్మిషన్లు తో నిర్మాణం చేపట్టిన అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకుండా కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వదిలివేయడం పట్ల సర్వ త్రయం వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## సోయా కొనుగోలును పరిశీలించిన ఏఎంసి చైర్మన్

**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 19 :**భైంసా పట్టణంలో మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సోయా కొనుగోడు కేంద్రాన్ని మంగళవారం భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్ పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన సోయపంటను వెంటనే కొనుగోలు చేసి వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను సూచించారు వీరి వెంటే స్థానిక నాయకులు ఉన్నారు

## ధర్మసమాజ్ పార్టీ ధర్మ యుద్ధం



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19.**ములుగు వాజేడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వాజేడు మండల కన్వీనర్ చెన్నం రాజు మాట్లాతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం పైన పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ, ఎస్టీ, ఈ బిసి, ప్రజలు దాదాపుగా ఒక కోటి కుటుంబాలు ఉన్నాయి. నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధా నంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, ఈ సమస్యల పైన ములుగు జిల్లా వాజేడు మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఐదు డిమాండ్లను రాష్ట్ర ప్రభు త్వం ముందు ఉంచుతున్నామని, ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించా లి.ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడలే ప్రతి గ్రామంలో ఆధునిక సదుపాయాలతో హాస్పిటల్ నిర్మించా లి. ప్రజలందరికీ వారి వారి అర్హతలను బట్టి గౌరవప్రదమైన పనిని కల్పించాలి తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచాలి. అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలి.భూమిలేని నిరుపేదలను గుర్తించి సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం భూమిని ఇవ్వాలి. సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సాంస్కృతిక సామాజిక ఆర్థిక%శీ%గ సుఖశాంతులతో సంతోషా%శీ%గ జీవిస్తారు. ఈ కార్యక్రమం లో వాజేడు మండల అధ్యక్షుడు ఇల్లేందుల చిరంజీవి మండల కన్వీనర్ చెన్నం రాజు కమిటీ సభ్యులు సమ్మ య్య,మహేష్,నరేష్,ఏసు,సందీప్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

### మూడు సెల్ ఫోన్ లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం




**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 19 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని బండలిం గాపూర్ క్రాస్ రోడ్ వద్ద వాహనములను తనిఖీ చేస్తుండగా పల్సర్ వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా వారిని తనిఖీ చేయగా ఓ కవర్లో గంజాయి ఉండడంతో నిందితు లు లోకిని వంశీ, కోయల్ కార్ రమేష్, లోకిని విగ్నేష్ అదుపులోకి తీసుకొని విచారించగా సోమవారం మెట్ పల్లి నుండి నిజామాబాద్ వెళ్లి అక్కడి నుండి నాందేడ్ కు వెళ్లి గతంలో పరిచయం ఉన్న అజార్ అనే వ్యక్తి వద్దకు వెళ్లి అతని వద్ద గంజాయిని కొనుక్కొని మెట్పల్లికి తీసుకొని వచ్చి గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక ప్యాకెట్ కు 400 రూపాయలకు అమ్ముతున్నట్లుగా తేలింది. నిందితుల గంజాయితో పాటు ఒక ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్ లు స్వాధీన పరుచుకొని ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దేశ తోలి ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 19 :**భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరాగాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ మహిళా సాధికారితకోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆమె పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇందిరాగాంధీ గొప్ప దార్శనికత కలిగిన నాయకురాలని, బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, 20 అంశాల కార్యక్ర మంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నా రు. ఆమె 'గరీబీ హటావో' నినాదం పేదరికాన్ని ఎదుర్కో వడానికి సహాయపడిందని, పోఖ్రాన్ వద్ద జరిగిన అణు పరీక్షతో ఆమె హయాంలో దేశం బలపడిందని ఆయన అన్నారు. వారిని ప్రతీ ఒక్కరం స్ఫూర్తిగా తీసుకుని ముం దుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, మండల అధ్యక్షులు గౌతమ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మావల మండల అసెంబ్లీ అధ్యక్షులు ఎంబడి బాలకృష్ణ, టౌన్ అధ్యక్షులు అలీమ్ ఖాన్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్, ఖాన్ అభిబ్, రహీమ్, ఆఫ్సార్, జమీర్ ఖాన్, కొరటి ప్రభాకర్, రెండ్ల రాజన్న, రావుల ప్రవీణ్,గాలిపెల్లి నాగన్న,అడెల్లు , వెంకటేష్, అఫ్రోజ్ ఖాన్,రాజేందర్, కిరణ్, అనిల్, సిర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
బుధవారం20 నవంబర్ 2024

## అసంపూర్తి అభివృద్ధి పనులపై ఎంపీ,ఎమ్మెల్యే ఆగ్రహం

**- అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం**



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19 :**అదిలాబాద్ జిల్లాలో గత ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ కార్యాల యాల నిర్మాణానికి 69 కోట్లు మంజూరు చేసిందని, ప్రస్తు తం ఆ భవనాలు సంపూర్తిగా ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చి ఏడాది గడుస్తున్న పట్టించుకోవడం లేదని ఎంపీ నగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఎంపీ,ఎమ్మెల్యే కలిసి, అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయా లను సందర్శించి,ఉన్నత స్థాయి అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మీడియా తో మాట్లాడారు.స్వరాష్ట్రంలో కూడా అదిలాబాద్ అభివృ ద్ధి నేతలు శీతకన్ను ధోరణి ప్రదర్శిస్తున్నారని మండి పడ్డా రు.ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేసి, అదిలాబాద్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అభివృ ద్ధిలో కేంద్ర ప్రభుత్వం వాటాను తీసుకువచ్చేందుకు తమ తమ భాద్యతగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధికారులు బిజెపి నాయకులు సుభాష్ స్వామి రెడ్డి .ఆడేల్లు. తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

## ఇందిరా గాంధీ జయంతోత్సవాలు


**- తెలంగాణ రాష్ట్ర స్థాయి సద్భావన పురస్కారాలు**

**- జర్నలిస్ట్ గట్టిపెల్లి రాజశేఖర్ కు సన్మానం**




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19 :** మెట్ పల్లి స్రవంతి నృత్య కళానికేతన్ సేవా సంస్థ మరియు సృజన వెల్ఫేర్ సొసైటీ మెట్ పల్లి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించినందుకు ప్రత్యేక ప్రతిభను కనబరిచినందుకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతోత్సవాల సందర్భంగా సద్భావన అవార్డుల పురస్కారాలు అందజేసిన స్రవంతి నృత్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు అందే మారుతి బాపూజీ. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల విశిష్ట సేవలు అందించిన ప్రతిభ కనబరిచిన 150 మందికి శాలు వాలతో సన్మానించి మేమెంటో అందజేస్తూ ప్రశంసా పత్రా లను అందించారు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు ఆర్ఆర్ న్యూస్ తెలంగాణ సీఈవో గట్టిపల్లి రాజశేఖర్ మరియు విత్రీ న్యూస్ రిపోర్టర్, రవిరాజ్ లకు సన్మానించి మెమెంటు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోటగిరి వెంకటస్వామి గౌరవ అధ్యక్షులు స్రవంతి నృత్య కళానికేతన్ అందే భవిత రాణి సంజీవ్ కుమార్ అధ్యక్షురాలు సృజన వెల్ఫేర్ సొసైటీ కాంగ్రెస్ సేవ దళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గుండెల్ని పిండే కాలుష్యం



భారతీయ నగరాల్లో పెరిగిపోతున్న వాయు కాలుష్యం వల్ల గుండెజబ్బులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తున్నది. వాయుకాలుష్యం ఇతరులకంటే గుండె జబ్బులున్నవారికి మరింత ప్రాణాంతకమని అమెరికా పరిశోధకులు గుర్తించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంస్థలతో కలిసి ఇంటర్‌మౌంటెన్ హెల్త్ సంస్థకు చెందిన పరిశోధకులు వాయు కాలుష్యం వల్ల ఆరోగ్య దుష్ప్రభావాలపై అధ్యయనం నిర్వహించారు. క్యూబిక్ మీటర్ గాలిలో 7 నుంచి 20 మైక్రోగ్రాముల కాలుష్య కారకాలు ఉన్న ఢిల్లీ మరికొన్ని నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహించారు.గాలి కాలుష్యం 2.5 పీఎం స్థాయిలో ఉన్న ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు, గుండె జబ్బుతో బాధపడే వారి నుంచి రక్త నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. వాయు కాలుష్యం వల్ల గుండె జబ్బు బాధితుల రక్త నమూనాల్లో అనేక అనారోగ్యకారకమైన మార్పులు గుర్తించారు. గుండె జబ్బులు ఉన్నవాళ్ల రక్త నమూనాల్లో ఇన్‌ఫ్లమేటరీ బయోమేకర్స్ (%జజూ27, ×్రూ%-18) చాలా ఎక్కువగా ఉన్నాయని తేలింది. గుండె జబ్బులు లేనివాళ్లలో ఏ మార్పూ కనిపించలేదు. హృద్రోగులు వాయు కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం చెబుతున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే గుండెకు అంత మంచిది.


## కొలువు తీరిన జైనథ్ ఆలయ పాలక వర్గం



**-ముఖ్య అతిథిగా హాజరై కమిటీ సభ్యులను సత్కరించిన శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19 :**అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయ అభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకమండలి సభ్యులందరు కృషి చేయాలని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణస్వామి ఆలయ కమిటీ చైర్మన్ , సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, టపాసులు కాలుస్తూ, డప్పు చప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు పాలకవర్గ కమిటీ సభ్యులు ఈఓ వామన్ రావు సమక్షం లో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలక వర్గానికి కంది శ్రీనివాస రెడ్డి శు భాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఆయన మాట్లాడు తూ అడ్డి రూకేష్ రెడ్డి చైర్మన్ నియమితులైనం దుకు సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తగిన న్యాయం చేస్తానన్నారు. ఆలయ అభివృద్ధి విషయం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళదామని సూచించారు.అనంతరం ఆలయ అధికా రులు కంది శ్రీనివాస రెడ్డి ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, ఉప అధ్యక్షులు విలాస్ రావు పటేల్,డిసిసిబి డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ కోడిచర్ల సుదర్శన్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ పుంద్రు వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉప అధ్యక్షులు పుంద్రు భీమ్,రెడ్డి,మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, నాయకులు మునిగేల విట్టల్, గడ్డం జగదీష్ రెడ్డి,మల్లా రెడ్డి,మాజీ గ్రామ సర్పంచ్ గడ్డం ప్రమీల – పోతా రెడ్డి,సింగిరెడ్డి రామ్ రెడ్డి,తిప్పిరెడ్డి సంతోష్ రెడ్డి,సామ జగదీష్ రెడ్డి,గడ్డం రవీందర్ రెడ్డి,మేడిపట్ల హనుమాంత్ రెడ్డి,కుంట కిష్ట రెడ్డి,నరకట్ల వెంకన్న యాదవ్,రాజన్న, పెద్ద బాయి,ఎల్మ గంగా రెడ్డి,బండి కిష్టన్న,బాసా సంతోష్, మహమూద్,లేడే ఆకాష్,యెల్టీ జగదీష్ రెడ్డి,ఇస్తారీ, మడవి చంద్రకాంత్, అశోక్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య సేవలు అందితేనే ప్రయోజనం




**ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19 :**పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలందినప్పుడే మేలు జరుగుతుందని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల శంకర్ అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన అన్నారు వైద్యం కోసం లక్షల్లో ఖర్చవుతుందని ప్రధానమంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు పెట్టుకుంటే 20 30 వేలు ఇస్తున్నారని ఆయన అన్నారు వైద్య సేవలపై శాసనసభలో ప్రస్తావనకు తెచ్చిన పెంపు లేదని ఆయన అన్నారు పేదలు సంపాదించుకునే ఆదాయంలో సగానికి పైగా వైద్యం కోసమే ఖర్చు చేయా ల్సి వస్తుందని ఆయన అన్నారు వైద్యం కోసం ఆస్పత్రిలో చేరిన వారికి పూర్తి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు పేదల కోసం కేంద్ర ప్రభు త్వం అమలు చేసే ఆయుష్మాన్ భారత్ లో కొన్ని సవర ణల కోసం ప్రతిపాదన చేశామని ఆయన అన్నారు. అనంతరం అదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని 52 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగు రవి.రఘుపతి. సంతోష్.సుభాష్. కృష్ణ యాదవ్. కృష్ణారెడ్డి.సన్నీ.శివ.రాష్ట్ర పల్. అశోక్ రెడ్డి. నరేష్. తదితులున్నారు.

## సాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి







**- మాదకద్రవ్యాల,మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టిసారించాలి**

**- నేరస్తులపై కోర్టుల నందు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టాలి**

**- సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**- బాధితులు పోగొట్టుకున్న 24 మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ ద్వారా కనుగొని తిరిగి అందజేత**

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 19 :** ల్లా వ్యాప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం నందు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిం ది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండలాల వారిగా పోలీసు సిబ్బంది గ్రామాలను సందర్శిస్తూ ప్రజల ను మాదకద్రవ్యాల ద్వారా, మత్తు పదార్థాల ద్వారా కలిగే నష్టాన్ని వివరించి చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా గంజాయి లాంటి వాటిని ప్రజలు వినియోగించ కుండా, పండించకుండా వాటి ద్వారా కలిగే అనర్థాలను, ప్రభుత్వ పథకాలను నష్టపోయే విధంగా ఉంటాయని తెలియజేయాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండడానికి కళాశాలలను పాఠశాలల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. కేసుల దర్యాప్తునందు నేరస్తులకు శిక్షలు పడే విధంగా విచారణ చేపట్టి చార్జిషీట్లను కోర్టుల నందు పొందుపరచా లని తెలిపారు. అదేవిధంగా గ్రామాలను సందర్శించిన ప్పుడు ప్రజలలో ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నవీన పద్ధతులపై, 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ఉపయోగంపై, బాధితులు నష్టపోయిన వెంటనే గోల్డెన్ పవర్ సమయంలో ఫిర్యాదు చేయాలని తెలియజేయాల న్నారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ నందు లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ల సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు, ఈ సంవత్సరం బాధితులు పోగొట్టుకున్న జైనథ్ మండలంలో ని 15 మొబైల్ ఫోన్లు, బేల మండలంలోని 9 మొబైల్ ఫోన్లను మొత్తం 24 మొబైల్ ఫోన్ లను జిల్లా ఎస్పీ బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. అదేవిధంగా సైబర్ క్రైమ్ ద్వారా నష్టపోయిన బాధితులకు కోర్టు ద్వారా తిరిగి అందించడం జరిగింది. అదేవిధంగా కోర్టుల నందు నేరస్థులకు శిక్షలు పడి బాధితులకు న్యాయం చేసే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది కోర్టు డ్యూటీ అధికారులకు, డి సి ఆర్ బీ సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతి అందించి ప్రోత్సహిం చారు. ఈ సంవత్సరం కోర్టు ద్వారా విధించబడిన శిక్షణలో ప్రధాన పాత్ర పోషించిన సిబ్బందికి అందజేయడం జరిగిం దని, భవిష్యత్తులో మరిన్ని కేసులలో నేరస్థులకు శిక్షలు పడి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరిస్తూ సోషల్ మీడియా నందు మరియు ప్రజలలో ప్రత్యేకంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ముందస్తు సమాచారాన్ని తెలుసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాను ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా ప్రతి ఒక్కరూ కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతిరోజు రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఎలాంటి దొంగతనాలు నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాల ని సూచించారు. గత రెండు నెలలు జిల్లా వ్యాప్తంగా జరి గిన కేసుల వివరాలను ప్రస్తుత స్థితిగతులను సిబ్బందిని అడిగి తెలుసుకుని విచారించారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేం దర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేంద ర్, బి సురేందర్ రెడ్డి, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు, డిసిఆర్బి, ఎన్ఐబి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్, సైబర్ క్రైమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.